


# రాజధాని వార్తలు

## RAJADHANI VARTALU

ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షికాదాయాన్ని వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కనే కాదు - హుస్సేన్ ఖాన్, ఎడిటర్

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 205, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2

మంగళవారం, 09-01-2024

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

### పారిశుధ్య కార్మిక సంఘాల తో మరోసారి చర్చలు జరిపిన మంత్రుల బృందం

**రాజధాని వార్తలు, అమరావతి:** పారిశుధ్య కార్మికుల డిమాండ్ల పరిష్కారానికై సంబంధిత సంఘాల ప్రతినిధులతో మరోసారి మంత్రుల బృందం శనివారం రాష్ట్ర సచివాలయంలో సుదీర చర్చలు జరిపింది. మంత్రుల బృందంలో సభ్యులైన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు(ప్రజా వ్యవహారాలు)సజ్జల రామకృష్ణారెడ్డి నేరుగాను, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ వీడియో కాన్ఫరెన్సు ద్వారాను ఈ చర్చల్లో పాల్గొని సంబంధిత సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపారు.

పారిశుధ్యానికి సంబంధించి అన్ని రకాల కార్మికులను అందరినీ క్లీన్ ఎన్విరాన్మెంట్ వర్కర్స్ గా పరిగణిస్తూ వీరందరికీ రూ.21 వేలు వేతనం చెల్లించడం, జి.ఓ..1 ప్రకారం అండర్ గ్రౌండ్ కార్మికులకు, డ్రైవర్లకు రూ.24,500 వేతనం చెల్లించడం, పాఠశాలలో పనిచేసే కంటిజన్స్ వర్కర్లకు ఇక నుండి సంబంధిత పురపాలక సంఘాల ద్వారా జీతాలు చెల్లించడం, పారిశుధ్యకార్మికులు కానివారి కేటగిరీల మార్పుల విషయంలో ఆర్థిక శాఖ వద్ద పెండింగ్ లో నున్న ప్రతిపాదనలపై సత్వరమే చర్యలు తీసుకోవడం, సివరేజ్ డెత్స్ కు సంబందంచి సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పరిహారం చెల్లించడం, కోవిడ్ మరణాలకు సంబందించి ఎక్స్ గ్రేషియా చెల్లింపుకై మరొక సారి ధరఖాస్తులు చేసేందుకు అవకాశం కల్పించడం, ప్రమాదవశాత్తు మరణించిన పొరుగుసేవ కార్మికులకు చెల్లించే ఎక్స్ గ్రేషియాను పెంచడం, వాటర్ సప్లైలో పనిచేసే నైపుణ్యం కలిగిన పొరుగుసేవల కార్మికులకు స్కిల్ డవలెప్మెంట్ ద్వారా శిక్షణ నిచ్చి సర్టిఫికేట్లు అందజేయడం, మరణించిన పొరుగుసేవల కార్మికుల దహన సంస్కారానికై ప్రస్తుతం అందజేచే ఖర్చులను పెంచడం, పొరుగుసేవ కార్మికుల పదవీ విరమణ భద్రత క్రింద నిర్ణీత సొమ్మును చెల్లించడం, పెండింగ్ లోనున్న రెగ్యులర్ కార్మికుల సరెండర్ లీవు బిల్లులకు పది రోజుల్లో చెల్లించడం, వీరి పి.ఎఫ్. ఖాతాలను తెరిపించడం, అర్హులైన పొరుగుసేవ కార్మికులకు నవరత్నాల పథకాలను అందజేయడం తదితర అంశాలపై ఈ సమావేశంలో సుదీర చర్చలు జరిగాయి.

ఈ సమావేశంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మీ, సిడిఎంఎ కోటేశ్వరరావు, స్వచ్ఛాంధ్రకార్పొరేషన్ విసి %ఽ% ఎండి గంధం చంద్రుడు తదితర అధికారులతో పాటు రాష్ట్ర మున్సిపల్ ఉద్యోగుల సంఘాల నాయకులు వి.రవి కుమార్ (YSRTUC), ఎ. రంగనాయకులు (AITUC రాష్ట్ర అధ్యక్షులు), కె. ఉమామహేశ్వర రావు (AP CITU ప్రధాన కార్యదర్శి), జి.రఘురామరాజు (TNTUC రాష్ట్ర ప్రెసిడెంట్), బాబా ఫక్రుద్దీన్ (AP MEWU, GVRKH వరప్రసాద్ AICTU రాష్ట్ర అధ్యక్షులు, కె. శ్రీనివాసరావు AICTU జనరల్ సెక్రటరీ), ఆర్.సత్యం GVMC ఎంప్లాయీస్ యూనియన్ ), ఇ. మధుబాబు AP Engineering Town Planning & Sanitation Workers Trade Union తదితరులు నేరుగా పాలొనగా పలు జిల్లాలకు చెందిన పలు కార్మిక సంఘాల ప్రతినిధులు వీడియో కాన్ఫరెన్సు ద్వారా పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి..

- ఈ నెల 19న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి.. ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్

**రాజధాని వార్తలు, అమరావతి:** ఈనెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్న 125 అడుగుల ఎత్తు కలిగిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ కోరారు.

ఆదివారం సాయంత్రం ఆయన స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి విజయవాడలో నూతనంగా రూపుదిద్దుకున్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణపై మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి దిక్సూచి, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 125 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని విజయవాడలోని స్వరాజ్య మైదానంలో ఈ నెల 19వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించనున్నారని, ఈ కార్యక్రమానికి కుల మత వర్గ విభేదాలు లేకుండా ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు.

రాజకీయాలకు కేంద్ర బిందువు, వాణిజ్య కేంద్రంగా విరాజిల్లుతున్న విజయవాడ నడిబొడ్డున అతి ముఖ్యమైన స్థలం స్వరాజ్య మైదానంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకొని సముచిత స్థానం కల్పించిందుకు అంబేద్కర్ గారి అభిమానులు, రాష్ట్ర ప్రజలందరి తరఫున ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.

నాలుగు వందల కోట్ల రూపాయలతో స్వరాజ్ మైదానంలో రూపుదిద్దుకున్న అంబేద్కర్ స్మృతి వనంలోని విశిష్టతలను ఆయన వివరిస్తూ విగ్రహం మాత్రం 125 అడుగులు ఎత్తు కలిగి ఉంటుందని, మరో 80 అడుగులు గల విగ్రహం కింది భాగంలో మూడు వేల మంది కూర్చోగలిగే మల్టీ కన్వెన్షన్ హాల్, 2 వేల మంది ఆసీనులు కాగల ఓపెన్ థియేటర్, బుద్దిస్ట్ మెడిటేషన్ హాల్, ఫౌంటెన్లు, పార్కు వంటి అన్ని రకాల సదుపాయాలతో దేశంలో కనీ వినీ ఎరుగని రీతిలో అద్భుతంగా నిర్మించడం జరిగిందన్నారు. ఈ విగ్రహాన్ని స్వేచ్ఛ, సమానత్వానికి గుర్తుగా (స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ, లిబర్టీ) పిలుస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక గొప్ప పండుగగా నిర్వహించనున్నదని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కేవలం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల వారికి మాత్రమే సంబంధించిన వ్యక్తి కాదని, దేశంలోని ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం కల్పించిన గొప్ప వ్యక్తి విగ్రహావిష్కరణకు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిగా ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని చైర్మన్ ఈ సందర్భంగా కోరారు.



Andhra Pradesh Non Resident Telugu Society
(An Entity of the Govt. of AP)
APNRTS

# ప్రవాసాంధ్ర భరోసా బీమా

విద్యార్థులకు ఉచితం

Important Announcement

ఉద్యోగులు / వలస కార్మికులకు 50% ప్రీమియం లో రాయితీ

విదేశాలలో ఉన్న ప్రవాసాంధ్ర విద్యార్థులు, ఉద్యోగులు / వలస కార్మికులకు సదవకాశం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ APNRTS అందిస్తున్న ప్రవాసాంధ్ర భరోసా బీమా 26 డిసెంబర్ 2023 నుండి 15 జనవరి 2024 వరకు ఉద్యోగులు / వలస కార్మికులు / డ్రైవర్లు / హౌస్ మెయిడ్స్ / హెల్పర్లు ఇలా వివిధ రంగాలలో పనిచేసే వారు ఇప్పుడు 3 సంవత్సరాలకు కేవలం రూ. 275 /- లతో నమోదు చేసుకోవచ్చు.

(3 సంవత్సరాలకు రూ. 550 /- ఉన్న ప్రీమియం ఇప్పుడు 50% రాష్ట్ర ప్రభుత్వ రాయితీతో రూ. 275 /- మాత్రమే)

విద్యార్థులు ఒక సంవత్సరానికి పూర్తి ఉచితంగా నమోదు చేసుకోగలరు.

(రూ. 180 /- ఒక సంవత్సరానికి ఉన్న ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వ రాయితీతో పూర్తిగా ఉచితం)

ఈ బీమా ముఖ్య ప్రయోజనాలు:

- బీమా తీసుకున్న వ్యక్తి ప్రమాదం వలన మరణించినా, శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ. 10 లక్షల ఆర్థిక సహాయం
- ప్రమాదం వలన సంభవించే గాయాలు, అనారోగ్యం చికిత్సకు అయ్యే హాస్పిటల్ ఖర్చులకు రూ. 1 లక్ష వరకు చెల్లింపు
- బీమా తీసుకున్న మహిళా ఉద్యోగులకు ప్రసూతి హాస్పిటల్ ఖర్చులకు రూ. 50 వేల వరకు చెల్లింపు
- ఇవేకాకుండా మరెన్నో ప్రయోజనాలు...

ఈ సదావకాశాన్ని ప్రవాసాంధ్రులు ఉపయోగించుకుని, అలాగే వివిధ దేశాలలో ఉన్న APNRTS కో ఆర్డినేటర్లు దాతల సహకారంతో ఎక్కువ సంఖ్యలో ఈ బీమా నందు నమోదు చేయించగలరు

మరిన్ని వివరాలకు 24/7 హెల్ప్‌లైన్‌ను సంప్రదించగలరు
+91 863 2340678 / +91 8500027678 (WhatsApp)

info@apnrts.com /APNRTSOCIETY 24/7 APNRTS హెల్ప్ లైన్ +91 863 2340678
www.apnrts.ap.gov.in /APNRTSOfficial +91 85000 27678

# మార్చిలో ఎన్నికల షెడ్యూలు ప్రకటనపై ఆసక్తి !

- **మార్చిలో వచ్చే ఎన్నికల షెడ్యూలు ప్రకటనపై ఆంధ్రా ఓటర్లలో పెరుగుతున్న ఆసక్తి!**
- **18వ లోక్ సభ ఎన్నికలతోపాటు ఏపీ సహా 4 రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు**
- **వైయస్ఆర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ప్రత్యేక కథనం**

**రాజధాని వార్తలు, అమరావతి:** ఏ రాష్ట్రంలో నైనా ఐదేళ్లుగా అధికారంలో ఉంటూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మంచి పరిపాలన అందించిన పాలకపక్షాన్ని మరోసారి గెలిపించుకోవడానికి ఆ రాష్ట్ర ఓటర్లు ఎంతో ఆతృత, ఆసక్తితో మరుసటి ఎన్నికల కోసం ఎదురుచేస్తుంటారు. భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో ఇలాంటి సందర్భాలు చూశాం. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి వాతావరణమే నెలకొని ఉంది. 2019 మే 30న వృద్ధాప్య పింఛన్ పెంపు ఫైలుపై నూతన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిగారి సంతకంతో మొదలైన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలన దిగ్విజయంగా సాగుతోంది. పేద, దిగువ మధ్య తరగతి ప్రజల అవసరాలు తీర్చడానికి, వారు అన్ని విధాలా తమ జీవితాలను మెరుగు పరుకోవడానికి వైఎస్సార్సీపీ సర్కారు వివిధ పథకాల కింద వారి బ్యాంకు ఖాతాల్లోకి ఇప్పటి వరకూ రూ. 2,46,000 కోట్లు బదిలీ చేసింది. అమ్మ ఒడి, రైతు భరోసా, వైయస్ఆర్ ఆసరా, కాపు నేస్తం, నేతన్న నేస్తం, వాహన మిత్ర, జగనన్న తోడు, జగనన్న చేదోడు వంటి జన సంక్షేమ ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీ లేదా నగదు బదిలీ) పథకాల ద్వారా గడచిన 55 నెలల్లో దాదాపు రెండున్నర లక్షల కోట్లు ప్రజలకు అందించింది జగన్ గారి సర్కారు.

ఇలాంటి ప్రజాహిత రాష్ట్ర సర్కారును మరోసారి గెలిపించి రాజన్న సంక్షేమ రాజ్యం ఇంకా పాతిక ముప్పయి సంవత్సరాలు కొనసాగేలా చూడడానికి ఆంధ్రా జనం ఉవ్విళ్లూరుతున్నారు. ప్రజలకు నిర్ణీత సమయంలో పై పథకాల కింద నగదు బదిలీ చేసే క్రమంలో కొన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం ఏదోవిధంగా డబ్బును సమకూర్చుతోంది. అప్పుడప్పుడూ నిధులు కొరతతో వేతనాలు చెల్లింపు కొద్దిగా ఆలస్యమైనాగాని పేద, దిగువ మధ్యతరగతి ప్రజలకు పై పథకాల కింద డబ్బును వారి అకౌంట్లలోకి జమ చేయడం మాత్రం జాప్యం కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది. ఇలా అసంఘటిత రంగంలోని బలహీన వర్గాల ప్రజల ఆర్థిక అవసరాలు ఎన్ని కష్టాలకోర్చి అయినా తీర్చడమే తన కర్తవ్యంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది.

### మార్చి రెండో వారంలోనే ఎన్నికల తేదీల ప్రకటన

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు చాలా ఏళ్ల తర్వాత 1999 నుంచీ పార్లమెంటు ఎన్నికలతో పాటు జరుగుతున్నాయి. ఇలా రాష్ట్ర శాసనసభ ఎలక్షన్లు వరుసగా అప్పటి నుంచి 2019 వరకూ ఐదుసార్లు జరిగాయి. లోక్ సభతోపాటు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసే పనిలో ఆంధ్రప్రదేశ్‌కి జతగా పక్కనున్న ఒడిశా. ఈశాన్య రాష్ట్రాలు సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ వచ్చి కొన్నేళ్ల క్రితం చేరాయి. ఈ ఎన్నికల నిర్వహణ చరిత్రను ఒక్కసారి వెనక్కి వెళ్లి పరిశీలిస్తే- ఈ 4 రాష్ట్రాల అసెంబ్లీలకు, 16వ లోక్ సభకు 2014లో, 2019లో కూడా మార్చి 15 లోపే ఎన్నికల తేదీలను (షెడ్యూలు) భారత ఎన్నికలసంఘం ప్రకటించిందని తెలుస్తుంది. 2014 ఎన్నికలకు అదే ఏడాది మార్చి 5న అన్ని తేదీలను (ఎన్నికల నోటిఫికేషన్ జారీ మొదలు ఓట్ల లెక్కింపు వరకూ) ఎన్నికల కమిషన్ ప్రకటించింది. 17వ లోక్ సభ ఎన్నికలతోపాటు జరిగిన 15వ ఏపీ అసెంబ్లీ, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీల ఎన్నికల షెడ్యూలును 2019 మార్చి 10న ఎన్నికల సంఘం వెల్లడించింది. సాధారణ ఎన్నికల షెడ్యూలును ప్రకటించే మీడియా సమావేశంలో భారత ప్రధాన ఎన్నికల అధికారి (సీఈసీ) కీలక సమాచారం వెల్లడిస్తూ ప్రసంగిస్తారు. తేదీలు, ఇతర వివరాలను ఈసీఐ ఉన్నతాధికారులు ఈ సమావేశంలో అందజేస్తారు. 2014 సాధారణ ఎన్నికలను 9 దశల్లో నిర్వహించారు. 2019 ఎన్నికలను 7 దశల్లో జరిపారు. 17వ లోక్ సభ ఎన్నికలతోపాటు జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను మిగతా అన్ని ఫలితాలతోపాటు మే 23న ప్రకటించారు. ఆంధ్ర అసెంబ్లీ ఎన్నికల చరిత్రలో కనీవినీ ఎరగని అత్యధిక మెజారిటీ సాధించిన వైయస్ఆర్‌సీపీ సర్కారు ఫలితాలొచ్చిన వారానికి జగన్ గారి నేతృత్వంలో కొలువుదీరింది. షెడ్యూలు ప్రకటించే సమయం ఇంకా 2 నెలలే ఉండడంతో ప్రస్తుత ప్రభుత్వాన్ని మరో ఐదేళ్లకు ఎన్నుకోవడానికి ఆంధ్రా ఓటర్లు ఎంతో ఉత్సాహంతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల వేడి చెప్పుకోదగ్గ స్థాయికి చేరుకున్న పెద్ద తెలుగు రాష్ట్రంలో ఎన్నికల తేదీల ప్రకటన వెలువడిన తర్వాత మరోసారి పండగ వాతావరణం నెలకొంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

### ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో టీచింగ్ పోస్టులు భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల

మొత్తం ఖాళీల సంఖ్య: 62.

పీజీటీ (9 - 12వ తరగతులకు): 05 పోస్టులు
టీజీటీ (6 - 10వ తరగతులకు): 30 పోస్టులు
పీఆర్టీ (1 - 5వ తరగతులకు): 16 పోస్టులు
ప్రీ ప్రైమరీ టీచర్స్ (నర్సరీ - యూకేజీ): 09 పోస్టులు
హెడ్ మిస్ట్రెస్ (ఏపీఎస్ ఆర్కేపురం ప్రీప్రైమరీ వింగ్): 02 పోస్టులు

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా.
దరఖాస్తుకు చివరితేది: 15.01.2023.
పూర్తి నోటిఫికేషన్ను క్రింది లింక్ నందు కలదు.

http://www.apjobs9.com/2023/12/army-public-school-recruitment.html

Buy / Sell
Capital
Amaravati
plots
9440662699

# సాహితీమూర్తులకు పురస్కారాలు

- అనంతపురంలో ఈ నెల 9న " అనంత తెలుగు బాషా వైభవ సదస్సు "
- రాష్ట్రంలో తెలుగు భాషా వికాసం కొరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం..
- విశాఖపట్నంలో ఉత్తరాంధ్ర సాహితీ సదస్సు నిర్వహిస్తున్నాం..
- నెల్లూరులో దక్షిణాంధ్ర సాహితీ సదస్సు నిర్వహిస్తున్నాం..
- తణుకులో గోదావరి సాహితీ వైభవ సదస్సు నిర్వహిస్తున్నాం..
- ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు రచయితలు, కవిపండితులు, సాహితీమూర్తుల వివరాలను వెబ్ సైట్ లో పొందుపరుస్తున్నాం..
- ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు శ్రీ పి. విజయబాబు.



**రాజధాని వార్తలు, విజయవాడ:** అనంతపురంలో ఈనెల 9న "అనంత తెలుగు బాషా వైభవ సదస్సు " నిర్వహిస్తున్నామని ఈ సదస్సులో తెలుగు భాషాభివృద్ధికి విశేష కృషి చేసిన 90 మందిని ఈ సమావేశంలో సత్కరిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు శ్రీ పి. విజయబాబు అన్నారు.

విజయవాడ ఇరిగేషన్ కాంపౌండ్ లో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పి. విజయబాబు మాట్లాడుతూ ' అనంత ' తెలుగు బాషా వైభవ సదస్సు అదేవిధంగా మున్ముందు ఆంధ్ర ప్రదేశ్ అధికార బాషా సంఘం తరపున తెలుగు బాషా గొప్పతనాన్ని నలుదిశలా వ్యాపింప చేసేందుకు నిర్వహించబోవు కార్యక్రమాల వివరాలను పాత్రికేయులకు వివరించారు. రాష్ట్రం నలుమూలల నుండి ప్రజలందరూ ఈసదస్సుకు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయన విజ్ఞప్తి చేసారు. పాలనావసరాల కోసం, తెలుగు భాషా సంస్కృతుల పరిపుష్టికి బాషా సంఘం పాటు పడుతున్నదన్నారు. తెలుగు భాష, ప్రపంచీకరణ నేపథ్యంలో రేపటి తరం భవిత కోసం ఆంగ్ల భాష అన్న గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి భావాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషా వికాసం కోసం కృషి చేస్తున్నదని ఈ సందర్భంగా అయన గుర్తు చేసారు. ఈ క్రమంలో తెలుగు భాషా వికాసం కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ అందులో భాగంగా గతంలో ఎన్నడూ లేని విధంగా తెలుగు సాహితీమూర్తులను విస్తృతస్థాయిలో పురస్కారాలు అందించి ముఖ్యమంత్రి ఆశయాలకు అభిరుచులకు అనుగుణంగా వారిని సగౌరవంగా సత్కరిస్తున్నామని అయన ప్రకటించారు.

రాష్ట్రవ్యాప్తంగా గిడుగు రామ్మూర్తి వారోత్సవాలు, వేమన శత జయంతి ఉత్సవాలు, అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం, అల్లూరి శత జయంతి వేడుకలు, గుర్రం జాషువా జయంతి ఉత్సవం, శంకరంబాడి సుందరాచార్య జయంతి, పొట్టి శ్రీరాములు జయంతి మరియు తెలుగు 'గళ' ప్రతిభా పురస్కారాలు వంటి వివిధ కార్యక్రమాలలో లబ్ధప్రతిష్టులైన అనేకమంది సాహితీమూర్తులను, అదేవిధంగా టీవీ, రేడియో 'స్వర' మాంత్రికులను ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం తరపున పురస్కారాలతో ఘనంగా సత్కరించామని అయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 9వ తేది అనంతపురం జిల్లాలో 'అనంత' తెలుగు భాషా వైభవ సదస్సు నిర్వహిస్తూ 90 మందిని ఈ సదస్సులో సత్కరిస్తున్నామని. 10 మంది సాహితీస్రష్టలను తెలుగు భాషా సేవ జీవిత సాఫల్య పురస్కారాలతోనూ, 40 మందిని తెలుగు భాషా సేవ ప్రతిభా పురస్కారాలతోనూ, మరో 40 మంది కవులు, కళాకారులను కూడా సత్కరించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా సాహిత్య వైశిష్ట్యం, జిల్లా భాష, పద్య కవిత్వం, ఆధునిక కవిత్వం, నవల, కథానిక, జానపదం, బళ్ళారి రాఘవ నాటకం, సాహిత్య విమర్శ, సాహిత్యంలో హాస్యం వంటి ప్రత్యేక ప్రసంగాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. 'జయహో శ్రీకృష్ణదేవరాయలు' నృత్యరూపకం ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని తెలిపారు. గతంలో ప్రకటించిన విధంగానే పూర్వ జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం మూడు కలిపి విశాఖపట్నం కేంద్రంగా 'ఉత్తరాంధ్ర సాహితీ సదస్సు' నిర్వహించనున్నామన్నారు. పూర్వ జిల్లాలైన నెల్లూరు, ప్రకాశం జిల్లాలు కలిపి నెల్లూరులో 'దక్షిణాంధ్ర సాహితీ సదస్సు', తణుకులో 'గోదావరి సాహితీ వైభవ సదస్సు', నిర్వహిస్తున్నామన్నారు. 'ధార్మిక సాహితీ సదస్సు' కూడా నిర్వహించనున్నామని అయన తెలిపారు.

టీవీ యాంకర్లకు తెలుగు 'గళ' ప్రతిభా పురస్కారాలు ఇచ్చిన విధంగానే మీడియా రంగంలో వ్యాస రచయితలకు అంటే తెలుగు భాష మీద మంచి పట్టు ఉన్న 'ఫీచర్ రైటర్లకు' కూడా పురస్కారాలు ఇవ్వనున్నామన్నారు. ఇదే క్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు రచయితలు, కవి పండితులు, సాహితీమూర్తుల వివరాల జాబితాను సమగ్రంగా నవీకరిస్తున్నామన్నారు. కనుక వారి పేరు, చిరునామా, చరవాణి, మెయిల్ అడ్రస్, రచనలు తదితర పూర్తి వివరాలను ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం అధ్యక్షుల వారి ఆంతరంగిక కార్యదర్శి బిట్టు రమేష్, చరవాణి. 8801811782, అదనపు అనంతరంగిక కార్యదర్శి వి. రఘు కుమార్ చరవాణి. 79894999978 కు వాట్సప్ ద్వారా లేదా ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం మెయిల్ అడ్రస్ olcommissionap@gmail.com కు పంపవలసిందిగా కోరుతున్నామన్నారు.

తెలుగుభాషాభివృద్దికి బాషా వికాసానికి విస్తృత స్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడానికి మమ్మల్ని ప్రోత్సహిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు శ్రీ పి. విజయబాబు అన్నారు. ఈ సమావేశంలో బాషా సంఘం సభ్యులు ఆచార్య రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరీముల్లా కవిత్వం

### దీపం రెక్క



ఓరిమి, ఓటమి
ఒక్కటి కాదు
కాలాన్ని నిందించకు
కువకువలాపిందని
పాలపిట్టను పరిహసించకు
అవసరాలు, అనివార్యాలను
మించిన గొప్ప అనుభవముందా?

అందరిముందూ, అన్నిసార్లూ
అన్నీ విప్పి చూపలేం
గుండె గర్భంలో
బుల్లి ఫిరంగిని పెంచుకుంటూ
కిటికీ మూయడం ఒక వ్యూహమే
ష్... గప్చుప్
వెన్నెల రాత్రుల పంచనామా
ఇప్పుడే మొదలయ్యింది
మరిన్ని నెలవంకల్ని కనే తీరాలి
నిజానికి పురుటి నొప్పులు
అందరికీ ఉంటాయి
మనుషుల్ని కొందరే కంటారు
విశ్వం చీకటిని చీల్చుకుంటూ
లంగరు వేయని నావలా
కిరణం ప్రయాణిస్తుంది
వీరుడికి వెనకడుగు వుంటుందా?
పిచ్చివాడా!

భయం, చావు వేర్వేరు కావు
పులుల గుంపులో చిక్కిన జింకలు
శవాల్లానే నటిస్తాయి
వీలు చూసి కొమ్ములూ విసుర్తాయి
పులి గాయపడిందో లేదో చెప్పు
పిండికొద్దీ రొట్టె
కసి కొద్దీ కవిత్వం
అలారం మోగుతోంది
నిస్పృహల దుప్పటి తీసి చూడు
ఉదయం జాడ లేదని
మళ్ళీ కునుకు తీయకు
మిణుకు మిణుకు మంటున్న
దీపం రెక్కలవిగో!
ఎవరి కోసమో
ఎదురు చూస్తున్నట్టున్నావ్
నీ వెంటే ప్రపంచం
ఇక పద..!


2bhk Apartments, attractive
price in Mangalagiri area
Call 9440662699


## నేటి నుండి ఏపీలో ఎన్నికల కమిషన్ పర్యటన

**రాజధాని వార్తలు,** అమరావతి: నేటి నుంచి ఏపీలో సీఈసీ బృందం మూడు రోజుల పాటు పర్యటించనుంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు అనూప్ చంద్ర పాండే, అరుణ్ గోయల్ రాత్రికి విజయవాడలో బస చేయనున్నారు. 9న రాజకీయ పార్టీలతో సీఈసీ బృందం సమావేశం కానుంది.అనంతరం ఓటర్ల జాబితాలో తప్పిదాలు, ఫిర్యాదులపై సీఈసీ సమీక్ష చేయనుంది. 10న ఎన్నికల సన్నద్ధతపై ఏపీ సీఈఓ ముఖేష్ కుమార్ మీనా ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఏపీలో ఓట్ల గల్లంతు, జాబితాలో అవకతవకలపై సీఇసీకి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫిర్యాదు చేయనున్నారు.


BUY / SELL
CAPITAL
AMARAVATI
PLOTS
9440662699


# ఎమ్మెల్సీలు సదస్సు...

- జనవరి 31న పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఎమ్మెల్సీలు సదస్సు
- రాష్ట్ర శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు
- శాసనమండలిలో ఎమ్మెల్సీలు పాటించవలసిన విధి, విధానాలపై భీమవరంలో ఎమ్మెల్సీల రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర శాసన మండల చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు తెలిపారు.





**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** భీమవరం (పశ్చిమగోదావరి జిల్లా): శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని శాసనమండలి చైర్మన్ క్యాంపు కార్యాలయం నందు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్ లతో కలిసి ఎమ్మెల్సీల సదస్సు నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు మాట్లాడుతూ శాసనమండలి యొక్క విధి, విధానాలు, క్వశ్చన్ అవర్, షార్ట్ డిస్కషన్స్, సభలో సభ్యులు వ్యవహరించవలసిన తీరు, అనుసరించవలసిన నిబంధనలు, సూచనలు, తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎమ్మెల్సీలతో సదస్సును నిర్వహించడం జరుగుతుందన్నారు. సదస్సు నిర్వహణకు భీమవరం బివి రాజు కాలేజ్ (విష్ణు కాలేజ్) ను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. చాలా సంవత్సరాల క్రిందట ఇటువంటి సదస్సును నిర్వహించడం జరిగిందని, ఇప్పుడు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించడానికి ఆలోచన చేయడం జరిగిందన్నారు. సదస్సు నిర్వహణ ప్రాంతంలో బందోబస్తు, పట్టణంలో పారిశుద్ధ్యం నిర్వహణ, అతిథులకు ఆహ్వానం, అతిథి మర్యాదలు, స్థానికంగా ఉన్న చర్చి, మసీదు, దేవాలయంలలో దర్శనం, ఆశీర్వచనం ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ఈ సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు. రవి ప్రకాష్, రాష్ట్ర అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పి.పి.కె రామాచార్యులు, జాయింట్ సెక్రెటరీ విజయ రాజు, సహాయ కార్యదర్శిలు శ్రీనివాసరావు, విశ్వనాథ్, పశ్చిమగోదావరి డిఆర్ఓ బి.శివన్నారాయణ, భీమవరం ఆర్డీవో కె .శ్రీనివాసులు రాజు, మున్సిపల్ కమిషనర్ కె.శ్యామల పాల్గొన్నారు.







# వాస్తవాలతో శ్వేతపత్రం విడుదల...!

**◆ 85 శాతం హామీల అమల్లో జగన్ రెడ్డి ఫెయిల్' అన్న టీడీపీ పుస్తకంలోని అంశాలపై వాస్తవాలతో శ్వేతపత్రం విడుదల చేసే ధైర్యం ముఖ్యమంత్రికి ఉందా?**

**◆ హామీల అమలుకు సంబంధించిన వాస్తవాలు వెల్లడించాకే జగన్మోహన్ రెడ్డి ప్రజల్ని ఓట్లు అడగాలి**

**◆నవరత్నాలుం మేనిఫెస్టోం పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో జగన్ రెడ్డి అమలు చేసింది కేవలం 15శాతమే.**

**◆ 4 ఏళ్ల 9నెలల జగన్మోహన్ రెడ్డి పాలన విధ్వంసకరం, నియంత్రత్వం, అవినీతి, అబద్ధాలమయం.**

**◆ 99 శాతం హామీలు అమలు చేశామంటూ ప్రజల్ని మోసగించడం కాదు.. టీడీపీ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి**

**◆ మద్య నిషేధం.. సీపీఎస్ రద్దు... ప్రత్యేకహెూదా.. 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ... అంగన్ వాడీ, మున్సిపల్ కార్మికుల జీతాల పెంపు హామీలు ఏమయ్యాయి?**

**◆ పోలవరం, అమరావతి నిర్మాణాల మాటేమిటి? ఏటా ప్రతి రైతుకి ఇస్తామన్న రూ.12,500ల సంగతేమిటి?**

**◆ పోలీస్ వ్యవస్థతో ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేసి, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు.**

**◆ ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పుడు జరిగిన నష్టం కంటే, జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగిన నష్టమే ఎక్కువ.**

**◆ రాష్ట్రం తిరిగి కోలుకోవడానికి కనీసం 15 ఏళ్లు పడుతుంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే తప్ప రాష్ట్రానికి, ప్రజలకు భవిష్యత్ లేదు.**

**◆ 2024 ఎన్నికల్లో టీడీపీ-జనసేన ప్రభుత్వాన్ని గెలిపించి, చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేస్తేనే రాష్ట్రానికి విముక్తి..ప్రజలకు సంతోషం**

మంగళగిరి: వైసీపీ ప్రభుత్వ పాలన ఎలాఉందో అధికారపార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులే ప్రజలకు చెప్పే పరిస్థితి వచ్చిందని, తమదాకా వస్తే గానీ వాస్తవం అర్థంకాదన్నట్టుగా వైసీపీ ఎమ్మెల్యేలంతా ముక్తకంఠంతో ఇచ్చిన హామీలు అమలుచేయనందున, ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని బహిరంగంగానే చెబుతున్నారని, దీనికంతటికీ కారణం జగన్మోహన్ రెడ్డి ప్రజల్ని మోసగించడమేనని టీడీపీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్రకుమార్ స్పష్టంచేశారు.

"2014 మరియు 2019 ఎన్నికలకు ముందుగానీ, అధికారంలో ఉన్న ఇన్నేళ్లలో గానీ జగన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలెన్ని అమలుచేసినవెన్నో గమనిస్తే కేవలం 15శాతం హామీలు మాత్రమే అమలుచేశారు. 85శాతం హామీలు పూర్తిగా బుట్టదాఖలు చేశారు. ప్రజలకుకల్లబొల్లి మాటలు చెబుతూ కాలక్షేపం చేసుకొస్తున్నారు. ఇది పూర్తిగా వాస్తవం.

99శాతం హామీలు అమలుచేశామని చెప్పుకుంటున్న జగన్ రెడ్డి, మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేలు తాము అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పగలరా? జగన్మోహ న్ రెడ్డి అధికారంలోకి రావడానికి ముందు నవరత్నాలనే హామీలిచ్చాడు. వాటిలో 99 శాతం అమలు చేశానని కూడా చెప్పుకుంటున్నాడు.

మద్య నిషేధం చేశాకే మరలా ఓట్లు అడుగుతామన్నవారు.. వాస్తవంలో చేస్తున్నది ఏమిటి?

మద్యనిషేధం చేశాకే మరలా ఓట్లు అడుగుతానని జగన్ రెడ్డి చెప్పింది నిజం కాదా? ఇప్పుడు కల్తీమద్యం తనపార్టీవారికిచెందిన కంపెనీలద్వారానే తయారు చేయిస్తూ, దాన్ని అధికధరకు అమ్ముతూ, కల్తీమద్యం తాగిస్తూ పేదల జీవితాల తో చెలగాటమాడుతున్నది నిజం కాదా? మద్యాన్ని నగదుకే విక్రయిస్తూ అంతు లేని అవినీతి చేస్తున్నారు. అమ్మేదే కల్తీ మద్యం..అదికూడా ఎక్కువ ధరకు. దానిలో మరలా ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టడం, మద్యం అమ్మకాలపై భవిష్యత్ లో వచ్చే ఆదాయాన్ని 25ఏళ్లపాటు తాకట్టు పెట్టి రూ.8వేలకోట్లకు పైగా అప్పులు తేవడం. ఇవన్నీ ఏమిటి? మద్యాన్ని నిషేధిస్తామని చెప్పిన హామీ లో జగన్మోహన్ రెడ్డి విఫలమైనట్టా..కాదా? దీనిపై వైసీపీనేతలు, మంత్రులు ఏం సమాధానం చెబుతారు? ఇష్టమొచ్చినట్టు మాట్లాడకుండా నేరుగా అడిగిన వాటికి సమాధానం చెప్పాలి.

ప్రత్యేకహెూదా సాధించి యువతకు ఉపాధి కల్పిస్తామన్న హామీ సంగతేమిటి?
25 మంది ఎంపీలను గెలిపిస్తే, రాష్ట్రానికి ప్రత్యేకహెూదా సాధించి పరిశ్రమలు వచ్చేలా చేసి, యువతకు లక్షలాది ఉద్యోగాలు ఇస్తానని జగన్మోహన్ రెడ్డి చెప్పిం ది వాస్తవం కాదా? 2019కు ముందు తన పార్టీ ఎంపీలతో రాజీనామాల డ్రామాలాడిన జగన్ రెడ్డి.. తరువాత వైసీపీ ఎంపీలతో ఇన్నేళ్లలో ఎప్పుడైనా ప్రత్యేకహెూదా కోసం కేంద్రాన్ని డిమాండ్ చేయించాడా? హెూదా కోసం ఎప్పుడైనా పార్లమెంట్లో వైసీపీ ఎంపీలు పోరాడారా? అధికారంలోకి రాకముందు ఒకటిచెప్పి, తరువాత మాట మార్చారు. మెడలు వంచి ప్రత్యేకహెూదా తెస్తామన్న వారు.. చివరకు కేంద్రం ముందు మెడలు వంచింది నిజం కాదా?

అమరావతి నిర్మాణంపై ఎందుకు నాలుక మడతేశారు?
అసెంబ్లీ సాక్షిగా ప్రతిపక్ష నాయకుడి హెూదాలో అమరావతి నిర్మాణానికి సమ్మతించిన జగన్మోహన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక ఎందుకు మాట మార్చాడు? చివరకు రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా.. అనాథ రాష్ట్రంగా మార్చారు. అమరావతి ప్రాంతాన్ని అడవిలా మార్చారు. రాజధానిలోని రూ.10వే లకోట్ల విలువైన నిర్మాణ సామగ్రిని వృథాచేశారు. మూడు రాజధానుల ఆలోచన తెరపైకి తెచ్చి రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. అమరావతి నిర్మాణం విషయంలో ఎందుకిలా చేశారో, ఇంతకుముందు ఇలా చెప్పామని, అధికారంలోకి వచ్చాక ఇలా చేశామని, రేపు మరలా అధికారంలోకి వస్తే ఇలా చేస్తామని 2024 ఎన్నికల ప్రచారంలో చెప్పగల ధైర్యం జగన్మోహన్ రెడ్డికి ఉందా?

సాగునీటి రంగానికి సంబంధించిన హామీలన్ని గాలికొదిలేశారు...
సాగునీటి రంగం.. ప్రాజెక్టుల నిర్మాణంపై ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా జగన్మో హన్ రెడ్డి నెరవేర్చలేదు. చంద్రబాబు అవినీతిమయం చేసిన పోలవరం నిర్మాణం తామే పూర్తిచేస్తామన్న వారు ఇప్పటివరకు ఏమీచేయలేదు. జలయజ్ఞం కింద రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీళ్లిస్తామన్నారు? ఎన్ని ఎకరాలకు నీళ్లిచ్చారో చెప్పగల రా? పోలవరం నిర్మాణం ఎందుకు ముందుకు తీసుకెళ్లలేకపోయారో చెప్పగలరా? వెలిగొండ ప్రాజెక్ట్ ను యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తామన్నారు. రాష్ట్రంలోని సాగునీ టి చెరువులన్నింటినీ నీళ్లతో నింపుతామన్నారు. ఇవన్నీ ఏమయ్యాయి?

2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ.. విద్యుత్ ఛార్జీల పెంపు.. పెట్రోల్, డీజిల్ ధరల భారంపై ఏం సమాధానం చెబుతారు?
2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఏమైంది? నిత్యావసరాల ధరలు.. విద్యుత్ ఛార్జీలు.. పెట్రోల్, డీజిల్ ధరలు చంద్రబాబు బాగాపెంచాడు.. తాము వస్తే తగ్గిస్తామన్నారు. అది ఏమైంది? జగన్మోహన్ రెడ్డి హయాంలో 5 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచాడు. ఆర్టీసీ ఛార్జీలు పెంచాడు. నిత్యావసరాల ధరలు ఊహించని విధంగా పెరిగాయి. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పెట్రోల్, డీజిల్ అధికరధర కు అమ్మిస్తున్నారు. కేంద్రప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకం తగ్గించినా, రాష్ట్రప్రభుత్వ వాటాగా తగ్గించాల్సిన సొమ్ము ఎందుకు తగ్గించలేదు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో లీటర్ కు రూ.10 నుంచి రూ.15వరకు తేడా ఉంది నిజం కాదా? పెట్రోల్..డీజిల్ అమ్మకాలతో ఎన్నివేలకోట్లు కొల్లగొట్టారో ప్రజలకు చెప్పా ల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదే. చమురు ధరలపెంపుతో నిత్యావసరాల ధరలు ఇంకా పెరుగుతున్నాయి. ప్రజల జీవనప్రమాణాలు బాగా దెబ్బతిన్నాయి. ఇవేవీ ప్రజలకు ఎందుకు చెప్పరు?

ప్రతిరైతుకి ఏటా రూ.12,500లు ఇస్తామన్న హామీ ఏమైంది?
రైతు భరోసా కింద ఏటా ప్రతి రైతుకి నేరుగా రూ.12,500 ఇస్తామన్నారు. అదే మొత్తం సాయాన్ని కౌలురైతులకు కూడా ఇస్తామన్నారు. ఎందుకు ఇవ్వలేదు? ఆఖరికి రైతులకు పంటనష్టం పరిహారం కూడా ఇవ్వలేని దుస్థితికి వచ్చింది నిజం కాదా? రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలిపారు.

సీపీఎస్ రద్దు సంగతేమిటి?
ఉద్యోగులకు ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పడం. అధికారంలోకి వచ్చాక ఉద్యోగుల్ని బెదిరించి వాళ్ల నోళ్లు మూయించారు. సీపీఎస్ రద్దు కాదుకదా ...చివరకు 1వ తేదీన జీతాలు ఇవ్వలేని పరిస్థితి తీసుకొచ్చారు. పోలీసులకు వీక్లీఆఫ్ ఇస్తామన్నారు. అదీ లేదు. అంగన్ వాడీ సిబ్బంది, మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచుతామన్నారు. అదీ లేదు. అంగన్ వాడీ సిబ్బంది 26 రోజులుగా సమ్మె చేస్తుంటే, వారికి న్యాయం చేయలేక చివరకు ఎస్మా చట్టం ప్రయోగించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లింపుల్లో కోతలు పెట్టారు. జీవోనెం-77 తెచ్చి చదువుకునే యువతకు అన్యాయం చేశారు. ఆరోగ్యశ్రీ పరిధి పెంచి అందరికీ వర్తింపచేస్తామన్నారు. కానీ చివరకు మార్పులు చేసి, పాక్షికంగా నే అమలుచేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి.

హామీల అమల్లో మడమతిప్పిన జగన్మోహన్ రెడ్డి...
నవరత్నాలు, మేనిఫెస్టోలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు మొత్తం 199. వాటిలో అమలు చేసినవి కేవలం 17 మాత్రమే. అసలు అమలు కాని హామీలు 109. ఇవి కాకుండా పాదయాత్ర సమయంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు 51, వాటిలో అమలుచేయనివి 44. అంటే 86శాతం హామీలు అమలే చేయలేదు. అలానే పాదయాత్రలో జిల్లాల్లో, నియోజకవర్గాల్లో ఎక్కడికక్కడ స్థానికంగా ఇచ్చిన హామీలు 480. వాటిలో అమలుచేసినవి కేవలం 3. అమలు కానివి 477..అంటే 98శాతం.

85 శాతం హామీల అమల్లో ఫెయిల్ అని టీడీపీ ముద్రించిన పుస్తకంలోని అంశాలకు సమాధానంగా ఈ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయగలదా?
ఇవన్నీ కలిపితే జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు 730 అయితే, వాటిలో అమలుచేసింది కేవలం 15శాతం మాత్రమే. 85శాతం హామీలకు మస్కా కొట్టి, ప్రజల్ని మోసగించారు. జగన్మోహన్ రెడ్డి హామీల అమల్లోచేసిన మోసాల్ని వాస్తవాలతో వివరిస్తూ తెలుగుదేశం పార్టీ 'నవరత్నాలుంమేనిఫెస్టోంజగన్ రెడ్డి ఇచ్చిన హామీల అమల్లో 85శాతం ఫెయిల్' అనే పేరుతో పుస్తకం కూడా ముద్రించింది. దీనిపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా లేదు. టీడీపీ తరుపున తాము ముద్రించిన పుస్తకంలోని అంశాలకు సమాధానంగా శ్వేతపత్రం విడుదల చేయగలరా అని ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నాం.

చంద్రబాబుతో పోలిస్తే సంక్షేమరంగానికి జగన్ రెడ్డి పెట్టిన ఖర్చు తక్కువే. బడ్జెట్ పెరిగినా సంక్షేమ రంగానికి కేటాయింపులు ఎందుకు పెంచలేదో ప్రభుత్వం చెప్పాలి
సంక్షేమ కార్యక్రమాల అమలుకు ముఖ్యమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిస్థితి ఏమిటో జగన్మోహన్ రెడ్డి చెప్పగలరా? ఈ రోజు వరకు రాష్ట్రంపై సుమారుగా ఉన్న అప్పు రూ.12లక్షల కోట్లు. రెవెన్యూ ఆదాయం గతంలోకంటే ఈ ప్రభుత్వంలో విపరీతం గా పెరిగింది. బడ్జెట్ లెక్కలు.. కాగ్ లెక్కల ప్రకారం ఆదాయం పెరిగినట్టు ఈ ప్రభుత్వమే చెప్పింది. పెరిగిన రెవెన్యూ ఆదాయానికి తగినట్టుగా సంక్షేమ కార్యక్రమాలకు నిధులు ఎందుకు కేటాయించలేదు? చంద్రబాబు హయాంలో మొత్తం బడ్జెట్లో సంక్షేమ రంగానికి 42, 44 శాతం నిధులు కేటాయిస్తే, వైసీపీ ప్రభుత్వం బడ్జెట్ పెంచినా, సంక్షేమ రంగానికి కేటాయింపులు ఎందుకు పెంచలే దు? 40 నుంచి 42 శాతమే ఖర్చు చేయడమేంటి? సంక్షేమ రంగానికి 44శాతం నిధులు కేటాయించిన చంద్రబాబు ప్రభుత్వం, మిగిలిన సొమ్మును మౌలిక వసతుల కల్పన, రాష్ట్రాభివృద్ధికి ఖర్చుపెట్టింది. కానీ ఈప్రభుత్వంలో మౌలిక వసతుల కల్పనే జగరడం లేదు. రోడ్లులేవు..డ్రైనేజ్ లు లేవు. ప్రజలకు మంచినీ రు, రైతులకు సాగునీరు అందించలేదు. ఎక్కడా కొత్తగా నిర్మాణాలు చేసిందిలేదు . వీటన్నింటికీ తోడు అదనంగా కేంద్రప్రభుత్వమిస్తున్న నిధులు కూడా దారి మళ్లించి ఎక్కడికక్కడ విచ్చలవిడిగా అవినీతికి పాల్పడ్డారు. నిజంగా అవినీతి జరగకపోతే ఆదాయం పెరిగి.. అప్పులు పెరిగినా రాష్ట్రంలో ఎక్కడా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు ఎందుకు జరగలేదో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సమాధా నం చెప్పాలి.

అప్పుల సొమ్ముతో పాటు, ఇసుక..మద్యం, మైనింగ్ దోపిడీతో వేలకోట్లు కొట్టేశారు
రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, అప్పుల వివరాలు దాచడంపై ఈ ప్రభుత్వానికి కాగ్ ఏటా మొట్టికాయలు వేసింది. ట్రజరీ అనుమతులు లేకుండా ఖర్చులు చేశారు. బడ్జెటేతర అప్పులు తెచ్చారు. కేవలం అప్పులకోసమే కొన్ని కార్పొరేషన్లు సృష్టించారు. ఎఫ్.ఆర్.బీ.ఎం పరిధిదాటి అప్పులు తేవడంపై కేంద్ర ఆర్థిక శాఖ తాఖీదులు ఇచ్చింది. అయినా కూడా ఎవరికీ ఎలాంటి సమాధానం చెప్పకుండా ఈ రోజుకి కూడా అప్పులనే నమ్ముకున్నారు. నిన్నగాక మొన్న కూడా రూ.3వేల కోట్లు అప్పు తెచ్చారు. ఈ సొమ్మంతా ఎటుపోతోంది? అప్పుల సొమ్ము కాకుండా ఇసుక అమ్మకాలతో వేలకోట్లు, మద్యంపై వేలకోట్లు, మైనింగ్ దోపిడీతో వేలకోట్లు దోచేస్తున్నారు.

హామీల అమలుపై శ్వేతపత్రం విడుదలచేశాకే జగన్ ప్రజల్ని ఓట్లు అడగాలి
2014కు ముందు, 2019 ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలెన్ని.. అమలుచేసినవి ఎన్నో జగన్మోహన్ రెడ్డి చెప్పాలి. అధికారంలోకి రాకముందు రాష్ట్రంపై ఉన్నఅప్పులెన్ని.. 2019 నుంచి ఇప్పటివరకు చేసిన అప్పుఎంత? వీటన్నింటిపై శ్వేతపత్రం విడుదల చేసే ధైర్యం జగన్మోహన్ రెడ్డికి ఉందా? శ్వేతపత్రం విడుదల చేశాకే మరలా ప్రజల్ని ఓట్లు అడగాలి. ప్రజలకు ఇప్పటికైనా వాస్తవాలు చెప్పకపోతే, ఈ ప్రభుత్వానికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు." అని రవీంద్రకుమార్ తేల్చిచెప్పారు.

rajadhanivartalu.com
9440662699

BUY SELL AMARAVATI LPS PLOTS
9440662699












# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎల్రక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699





## మళ్లీ బిజీ అవుతున్న - నిత్యామీనన్!

ఆ మధ్య కాస్త నిదానించిన నిత్యామీనన్ గత ఏడాది 'తిరు' సినిమాతో మళ్లీ జూలు విదిల్చింది. అటు తమిళంలో, ఇటు తెలుగులో మంచి హిట్ అందుకుంది. దాదాపు తన కెరీర్ ముగిసిందని అందరూ అనుకుంటున్న సమయంలో వచ్చిన 'తిరు' నిత్యామీనన్ కి మళ్లీ పెద్ద బ్రేక్‌గా నిలిచిందని చెప్పక తప్పదు. ఆ తర్వాత 'కుమారి శ్రీమతి' వెబ్‌సిరీస్ కూడా తనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ప్రస్తుతం తమిళంలో జయం రవి హీరోగా తను నటిస్తున్న చిత్రం 'కాదలిక్క నేరమిల్లై'. 60ఏళ్ల క్రితం ఇదే పేరుతో తమిళంలో ఓ చిత్రం రూపొందింది. ఆ సినిమా ఇప్పటికీ అక్కడ క్లాసిక్. ఆ పేరుతో ఇప్పుడు సినిమా చేయడం అంటే నిజంగా సాహసమే. ఉదయ్‌నిధి స్టాలిన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆయన భార్య కిరుతిగ ఉదయ్‌నిధి దర్శకురాలు. ఈ సినిమా గురించి నిత్యామీనన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'మణిరత్నం 'ఓకే కణ్మని' తర్వాత నేను చేస్తున్న పూర్తిస్థాయి ప్రేమకథ ఇది. ఇందులో పాత్ర చాలా భిన్నంగా ఉంటుంది. కురితిగ అద్భుతమైన దర్శకురాలు. తను నా పాత్రను తీర్చిదిద్దిన తీరు అద్భుతం.

ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేశాం. బహుశా సమ్మర్‌లో విడుదల ఉండొచ్చు. నేను మాత్రం ప్రేక్షకుల మధ్యలో కూర్చొని ఈ సినిమా చూస్తా' అని చెప్పుకొచ్చింది నిత్యామీనన్









Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan